మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 29,ప్రభాతవార్త: పీజేపీ కెనాల్ ఇన్‌ఫ్లో పెరిగినందున లోతట్టు ప్రాంతాలు, నదిగర్భ ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారుఎగువ ప్రాంతాలలో అధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా ధరూర్ మండలంలోని పరీవాహక ప్రాంతాలలో ఎగువ ఆనకట్టల నుండి నేటి విడుదల పెరిగినందున, శిరిశి ఆనకట్టలోకి ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నదని, ఈ సాయంత్రం నాటికి స్పిల్‌వే గేట్లు తెరవబడతాయని, ప్రస్తుతం ఉన్న 40,000 క్యూసెక్కుల నుండి రేపటి వరకు దాదాపు 1,00,000 క్యూసెక్కుల నేటి ప్రవాహం పెరగవచ్చు ని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భద్రత కోసం తగినా జాగ్రత్త చర్యలను చేపట్టాల ని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు. నదిలో నీటి మట్టాలు పెరిగే అవకాశం గురించి నిర్వాసితులను, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాలలోని వారిని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. తదుపరి నోటీసు వచ్చే వరకు నదీగర్భంలోకి లేదా ఆనకట్ట దిగువన ఉన్న ఏవైనా వరదలకు గురయ్యే మండలాల్లోకి ప్రవేశించవద్దని లేదా వాటిలోకి వెళ్లవద్దని ప్రజలకు తెలుపారు.

భూముల నష్టపరిహారం
అందేలా చర్యలు..

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

భూములు పోయిన రైతులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గద్వాల,మే 29,ప్రభాతవార్త: భారత్ మాలా రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరంగా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన కే.టీ మండలం కుచినేర్ల, అయిజ మండలం దేవబండ గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కేటీ దొడ్డి నుండి రాజోలి వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవున భారత్ మాల రహదారి నిర్మించబడుతున్నదని తెలిపారు.భారత్‌మాలా రహదారి పూర్తయిన తర్వాత రవాణా, వ్యవసాయం, వ్యాపారం వంటి అనేక రంగాల్లో జిల్లా వేగవంతమైన అభివృద్ధి సాధించగలదని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 70 నుండి 80 శాతం వరకు పనులు పూర్తయ్యాయని,ఇది రైతుల సహకారంతోనే సాధ్యమైందని పేర్కొన్నారు.రైతుల సహకారంతో మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసి, రహదారిని ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకోవరావడం జరుగుతుందని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. నష్టపరిహారం పెంచే దిశగా ఎన్‌హెచ్ఏఐ అధికారులతో చర్చలు జరుపుతున్నామని, తగిన నిధులు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని తెలిపారు.రైతుల సహకారం వల్లే ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకుందని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లో కూడా అదే విధంగా సహకారం అందిస్తే, మిగిలిన పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈసమావేశంలో అదనపు కలెక్టరు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల
అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, మే 29 ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ సారి ముందస్తుగానే ముసురు వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని పీసీ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు వైద్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పంచాయతీరాజ్, వాటర్ సప్లై, మున్సిపల్, ఎడ్యుకేషన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటిలలో గతేడాది ఎన్ని కేసులు నమోదు అయ్యాయి ? ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకున్నారని కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే శిథిలావస్థకు చేరిన పెద్ద పెద్ద భవనాలను కూల్చివేసేందుకు యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ అధికారులే వాటిని కూల్చి వేయించాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయ చంద్రమోహన్ సిజనల్ వ్యాధుల గురించి,దోమలవల్ల వచ్చేవ్యాధులు,వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా వివరించారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.శైలజ,డిపిఓ భిక్షపతి, డిఎల్‌పిఓ సుధాకర్, నారాయణపేట, మక్తల్, మద్దూర్, మున్సిపల్ కమిషనర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మరికొన్ని ఇసుక
రీచులను గుర్తించాలి..

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి క్రైమ్, మే 29 ప్రభాతవార్త : మన ఇసుక వాహనం ద్వారా గృహ నిర్మాణాలకు ఇసుక అందించేందుకు మరికొన్ని ఇసుక రీచులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ ద్వారా జిల్లాలో కొత్తగా ఎక్కడెక్కడ ఇసుక రీచ్‌లు గుర్తించారు, వాటి భౌగోళిక పరిస్థితులు ఏంటి అనేది చర్చించారు. తుంపల్లి గ్రామం, వీర రాఘవపూర్ ఇసుక రీచ్ లో 3990 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని, ఇరిగేషన్, భూగర్భ జలాలు, మైన్స్ అండ్ జియాలజి ద్వారా పరిశీలన చేసిన రిపోర్టును కలెక్టర్ ముందు ఉంచారు. వీర రాఘవపూర్ రీచ్ నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక తీసుకునేందుకు కమిటీ తీర్మానం చేసింది. మదనపూర్ మండలములోని కొత్తపల్లి, దుప్పల్లి రీచులను పరిశీలించడం జరిగిందని అక్కడ నిబంధనలకు అనుగుణంగా ఇసుక లభ్యత లేదని మైన్స్ అధికారి తెలుపగా ఆన్‌లైన్ మ్యాప్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ కమిటీ సభ్యులు మరోమారు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. పెద్దమందడి మండలం చిలకటోనీ పల్లి, కర్వేన గ్రామాల్లోనీ రీచులను సైతం పరిశీలించడం జరిగిందని, అక్కడ నిబంధన ప్రకారం ఉండాల్సిన ఇసుక లభ్యత లేదని అందువల్ల రీచ్‌గా పరిగణించి ఇసుక తీసుకోలేమని కమిటీ నిర్ధారించింది. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఎడి. మైన్స్ గోవిందరాజులు, భూగర్భ జలాల ఎ.డి. దివ్యజ్యోతి, డిఎల్పీఓ రఘునాథ్, ఇరిగేషన్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలన
- హన్వాడలో రైతు ఆగ్రో సేవా కేంద్రం తనిఖీ

ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే29, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ హన్వాడ మండలంలో పర్యటించారు. మండలంలో ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 91మంజూరు చేయగా, వాటిలో 6బేస్మెంట్, 56మార్కింగ్ చేసినట్లు అధికారులు వివరించారు. వాటిలో బేస్మెంట్ కంప్లీట్ అయిన లబ్దిదారురాలు గిరిజ ఇంటి దగ్గరికి వెళ్లి కలెక్టర్ పరిశీలించారు. తరువాత పక్కన ఉన్న లబ్దిదారురాలు పద్మ ఇంటికి వెళ్లి నిర్మాణం పరిశీలించారు. మీకు ఇల్లు మంజూరు అయినందుకు ఎలా ఉందని అడిగారు. మాకు చాలా ఆనందంగా ఉంది ఇంతకుముందుకు మేము కిరాయి ఇంట్లో ఉన్నాము ఇప్పటివరకు ఇల్లు కట్టుకోలేదు ఇప్పుడు కట్టుకుంటున్నాము అని పద్మ కలెక్టర్‌కు తెలిపింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిజైన్ ప్రకారం 5లక్షల యూనిట్ కాస్ట్ లో టెక్నాలజీ ప్రకారం తక్కువ ఖర్చుతో అందంగా కట్టుకోవచ్చు అని కలెక్టర్ వారికి అవగాహన కలిగించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో కట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించి గృహ నిర్మాణ శాఖ అధికారులను అభినందించారు. హన్వాడ దాచక పల్లిలో చెంచు కాలనీలో పేదల గృహాలు పరిశీలన అనంతరం మండలంలోని దాచేపల్లి గ్రామంలో చెంచు కాలనీలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. 1988 సంవత్సరంలో 8000 యూనిట్ కాస్ట్ తో పెట్టించుకున్న పేదల గృహాలను కలెక్టర్ పరిశీలించారు. చెంచు కాలనీ నివాసులు జిల్లా కలెక్టర్ కలిసి 37 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. వారి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ గురువారం చర్చి కాలనీలో శిథిలావస్థలో ఉన్న 25 ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవోను ఇండ్లను వెరిఫై చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,మండల అధికారులు అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో అగ్రో రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల స్టాక్ పరిశీలించారురైతులతో మాట్లాడి ఏ పంటలు సాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. జీలుగ విత్తనాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుకు విత్తనాలు,ఎరువులు కొన్న రశీదు తీసుకోవాలని,రశీదు పంట పూర్తి అయ్యే వరకు భద్ర పరచుకోవాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమై అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగావ్యవసాయ ,పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పిరి డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు.

సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు

- ఐఐఐటీ మంజూరుపై ఉమ్మడి జిల్లా నేతల హర్షం
- ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు

సీఎం బొకే అందజేస్తున్న ఎమ్మెల్యేలు యెన్నం, అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 29, ప్రభాతవార్త: రాజీవ్‌గాంధీయూనివర్సిటీ ఆఫ్‌నాలెడ్జ్ టెక్నాలజీ, ట్రిపుల్ ఐటీ కళాశాలను మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి జిల్లా నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో పాటు దేవర కద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్‌రెడ్డి,జనంపల్లి అనిరుధ్‌రెడ్డి,వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, తూడి మేఘారెడ్డి,వీర్లపల్లిశంకర్ పాల్గొన్నారు.

ఐఐఐటీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల..

రాజీవ్‌గాంధీ వైజ్ఞానికసాంకేతిక విశ్వవిద్యాల యం (ఆర్జీయూకేటీ) బాసర,మహబూబ్‌నగ ర్(కొత్తగా ఏర్పాటైన)లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 1,680 సీట్లకు అభ్యర్థులు మే 31 నుంచి జూన్ 21 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు జూన్ 25 వరకు అవకాశం ఉంటుంది.

దరఖాస్తుల సమర్పణ ఇలా..

మే31నుంచి జూన్21వరకు ప్రత్యేక కేటగిరి, దివ్యాంగ విద్యార్థులకు జూన్ 25 వరకు ఉండనున్నది. ఎంపిక చేసిన విద్యార్థుల జాబితాను జులై 4న విడుదల చేయనున్నారు. మొదటి విడత కౌన్సెలింగ్ జులై 7న ఉండనున్నది.

రుసుముల వివరాలు:

తెలంగాణలోని ఓసీ, బీసీ వారికి రూ.500 ఎస్సీ, ఎస్టీ వారికి రూ.450 ఇతర రాష్ట్రాల వారికి(గ్లోబల్) రూ.1500 తెలంగాణలోని గ్లోబల్ సీట్ల కోసం రూ.1500 ఎన్ఆర్ఐలు, విదేశీ విద్యార్థులకు 100 డాలర్లు

ఎంపిక విధానం:

పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రతి సబ్జెక్టులో వచ్చిన మార్కులను పరిశీలిస్తారు. వచ్చిన మార్కులకు జిల్లా పరిషత్తు, ఆదర్శ పాఠశాలలు, వసతిగృహాలలో ఉండకుండా బయట చదువుకున్న విద్యార్థులకు వెనుకబాటు సూచీ కింద 4 శాతం మార్కులను కలిపి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

జూరాలకు పోటెత్తిన వరద

- 10గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 29 ప్రభాతవార్త : ఎగువన కురుస్తున్న భారీవర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ఇన్‌ఫ్లో 40వేల క్యూసెక్కులు ఉండగా,అవుట్‌ఫ్లో 1,559 క్యూసెక్కులు ఉన్నట్లు తెలుస్తోంది . రేపటి లోపు లక్ష క్యూసెక్కులకు వరద చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516. మీటర్లు ఉండగా ప్రస్తుత నీటిమట్టం.. 317.360 మీటర్లు ఉంది.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థం 9.657 టీఎంసీలు ఉండగా, ప్రస్తుత నీటి నిల్వ 7.379 టీఎంసీలు ఉంది.ఈకారణంగా నేడు స్పిల్ వే గేట్స్ తెరిచే అవకాశం కనిపిస్తోంది. జూరాల ప్రాజెక్టు భారీగా వరద చేరడంతో ప్రాజెక్ట్ అధికారులు 10 గేట్లుఎత్తి 66వేల క్యూసెక్కుల నీటినిదిగువకు వదిలారు.ఈ నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో జాలర్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా,మే నెలలో జూరాల ప్రాజెక్టు గేట్లుఎత్తడం ఇదేతొలిసారి అని అధికారులు వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు
ఇబ్బందులు కలుగొద్దు..

- ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి
- రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశం

మిల్లులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోహనరావు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే29, ప్రభాతవార్త: రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశించారు. గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్, మిడ్జిల్ మండలం చిల్వేరు, మున్ననూర్ గ్రామాల్లో బాలానగర్ మండలం,చెన్నవెల్లి ఉదిత్యాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోళ్ల పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమ శాతం వచ్చిన వరి ధాన్యం కొనుగోలు చేసి తరలించాలని సూచించారు. రైతులకు ఏ సమయంలోనూ ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు. జడ్చర్లలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించారు. స్టేజ్ -2 కదలికను వేగవంతం చేయాలని తదనుగుణంగా అదనపు ట్రక్కులను ఏర్పాటు చేయాలని గోడౌన్ ఇన్‌ఛార్జ్‌కు సూచించారు. బియ్యం నిల్వల నాణ్యత (సన్నాబియ్యం) కూడా పరిశీలించారు. అనంతరం వెంకటరమణ, సద్గురు రాఘవేంద్ర బాయిల్డ్ రైస్ మిల్లులను సందర్శించారు. అక్కడ ధాన్యాన్ని దిగుమతి, సీఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి జి.శ్రీనివాస్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్,తహశీల్దార్లు, సిబ్బంది కూడా ఉన్నారు.

జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నకిలీ విత్తనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన

చెక్ పోస్ట్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

నెల వారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

పోలీస్ అధికారులతో సమీక్ష చేస్తున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

గద్వాల, మే 29,ప్రభాతవార్త: జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు సర ఫరా కాకుండా చూడాలని, నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఎక్కడైనా రోడ్డు పాడైన , నీరు నిండుకున్న వాహన దారులు రోడ్డు ప్రమాదా లకు గురి కాకుండా తక్షణమే స్పందించి పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ..జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై, గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావ్నేశ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలం ముందస్తుగా ప్రారంభమై నిరంతరంగా కురుస్తున్న దృష్ట్యా సిబ్బందినీ అప్రమ్మత్త చేస్తూ పోలీస్ స్టేషన్ నందు ఉండెల చూడాలని, ఎక్కడైనా రోడ్డు పాడైన , నీరు నిండుకున్న అక్కడ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు వెంటనే చేపట్టాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో ఇప్పటికే గుర్తించిన హాట్ స్పాట్స్ లలో ఆర్ అండ్ బి వారితో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలన్నారు. అలాగే వాగులు, వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందాలు నిత్యం షాప్స్, గోదాములలో తనిఖీలు చేపడుతూ ఆక్టివ్ గా ఉండాలన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందేల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలన్నారు. జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ విజిబుల్ పోలిసింగ్ ను పెంచాలని, ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా పిపిఓ కు సంప్రదించాలని తెలిపారు. పోలీస్ అధికారులకు, సిబ్బంది పనితీరును సులభతరం చేసుకునేందుకు అమలవుతున్న హెచ్ ఆర్ ఎం ఎస్ ను అందరూ ఆన్లైన్ లో ఆచరించేవిధంగా మాడాలని, సిబ్బంది లీవ్ లు, గ్రీవెన్స్, రివార్డులు, పనిష్మెంట్ లు తదితర వివరాలు హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా పొందెల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదు అయ్యే కేసులకు సంబంధించిన సీడీ ఫైల్స్ ను రైటర్స్ సీసీటీఎన్ ఎస్ ద్వారా ఆన్లైన్ లో పొందుపరచాలని చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి వచ్చిన ప్రతి పిర్యాదలపై తీసుకున్న చర్యలను రిపోర్ట్ ద్వారా పంపాలని, రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. మెగా వెహికల్ చెకింగ్ లు, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లు నిర్వహించి ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల పై ప్రజలను చైతన్యం చెయ్యాలని, నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై అధికారులను అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధనపై పలు సూచనలు చేశారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. ఆయా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా నిందితులకు శిక్షలు పడేలా కృషి చెయ్యాలని అన్నారు. ఈ సమావేశం లో డి .ఎస్పీ మోగిలయ్య , ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్ , టాటా బాబు,ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ , డీసీ ఆర్బి విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల తనిఖీ

అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్

బాలానగర్, మే 29 ప్రభాతవార్త : బాలానగర్ మండల కేంద్రంతోపాటు ఉడిత్యాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు ఆకస్మిక తనిఖీలు చేశారు. వడ్లలో తేమ ఎక్కువగా ఉండటం వలన కొనుగోలు ఆలస్యం అవుతుందని, రైతులు చింతించవద్దని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మండలంలోని పెద్దరేవల్లి, చిన్న రేవల్లి, హేమాజిపూర్, మోతిఘనీర్ తదితర గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలు జరుగుతుందని, ఇంకా 15 రోజులైనా వడ్ల కొనుగోలు కేంద్రాలను కొనసాగించి, రైతుల వద్ద నుంచి వడ్లను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. తేమ ఎక్కువగా ఉండటం వలన రైస్ మిల్లర్లు వడ్లను తీసుకోవడం లేదని, రైతులు వడ్లను ఆరబెట్టి తేమ శాతం 15 లేదా 16 రాగానే తీసుకొస్తే, కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకి పంపిస్తామన్నారు. ఈ తనిఖీలలో డిఎం రవినాయక్, డిఎస్ఓ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఆనందం

ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం

ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవాబుపేట, మే 29ప్రభాతవార్త : ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఆనందమని ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ మాట అని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందించే కార్యక్రమంలో ప్రెసిడెంట్ కార్యక్రమంలో మండల నాయకులు అన్నారు. నవాబుపేట మండల కాకర్జాల తండాలో ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రొసీడింగ్స్ అందజేసిన అనంతరం ఆనందంలో సీఎం, ఎమ్మెల్యేకి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్‌తోపాటు మండల అధ్యక్షులు నేరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసి రామ్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, కొల్లి నర్సింలు, ఎరుకలి రాము, ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్,కరోబర్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక విడుదల

గోడ పత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

ఉప్పునుంతల, మే 29 ప్రభాతవార్త : తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని గురువారం అచ్చంపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో అచ్చంపేట సిఐ రవీందర్, అచ్చంపేట ఎస్ఐ రమేష్ సమక్షంలో గోడపత్రికను విడుదల చేశారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం నాగర్ కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రేపు శనివారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరిగే తెలంగాణ జర్నలిస్టుల రజతోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సీఐ రవీందర్, అచ్చంపేట ఎస్ఐ రమేష్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు శ్రీనివాసులు, రఫూఫ్, చందు నాయక్,బాల్‌లింగం, శేఖర్, ప్రకాష్ ,సుధాకర్, శివ, మురళి, జహంగీర్, రాఘవేందర్, తహేర్, రవిందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో టాస్క్ ఫోర్స్ విస్తృత తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఆత్మకూర్ మే 29, ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో గురువారం రోజు మండల టాస్క్ ఫోర్స్ అధికారులు వినయ్ కుమార్ ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ తదితరులు ఎరువుల దుకాణాల్లో విస్తృతంగా తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు విక్రయించినటువంటి ప్రతి ఎరువులు, విత్తనాల కొనుగోలుకు సంబంధించి విధిగా రసీదులు చెల్లించాలని లేనిపక్షంలో డీలర్లపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా మండలంలోని రైతాంగానికి ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా డీలర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు అంతకు ముందుగా పట్టణంలోని సాయిరాం ట్రేడర్స్ మరియు నరహరి ట్రేడర్స్ ఎరువుల దుకాణాల్లో పనితీరు నిర్వహిస్తూ రిజిస్టర్లను ఎరువుల మరియు విత్తనాల నిలువలను నిశితంగా పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపే విధంగా హోదాలో నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మక్తల్ టౌన్, మే 29 ప్రభాతవార్త: మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్న ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ఇతర సంక్షేమ పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే అధికారులు అందజేస్తున్నార ని, లబ్దిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పథ కాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు, శ్రేణులు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి కుమార్, కట్టా సురేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బ్యాగరి సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జూన్ 16 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

బాలానగర్, మే 29 ప్రభాతవార్త : బాలానగర్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 16వ తేదీ వరకు బాలానగర్ మండల్‌లోని వివిధ గ్రామాల్లో ఈ సదస్సులు జరుగుతాయని తెలిపారు. జూన్ నెల 3న పెద్దాయపల్లి మరియు కేతిరెడ్డిపల్లి, 4న బాలానగర్, బోడ జానంపేట, 5న చిన్న రేవల్లి, పెద్ద రేవల్లి, 6న నేరళ్ల పల్లి, మోతి ఘనపూర్, 9న గుండేడ్, ఉడిత్యాల, 10న హేమాజీ పూర్, తిరుమలగిరి, 11న మొదంపల్లి, సూరారం, 12న నందారం, నామ్యతాండ, లింగా రం, సేరిగూడ, 13న గౌతాపూర్, అప్పాజీపల్లి, 16న మాచారం గ్రామాలలో ఆయా గ్రామ పం చాయతీ కార్యాలయం ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రచార జాతను చేపట్టిన దృశ్యం

ఇటిక్యాల, మే 29 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని బడి ఈడు కలిగిన ప్రతి పిల్లలను తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎర్రవల్లి మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని టీఎస్ యుటిఎ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రచార జాతను ఎంఈఓ అమీర్ పాషా ప్రారంభించగా ఎర్రవల్లి మండలంలో తిమ్మాపూర్, ఎర్రవల్లి, ఇటిక్యాల మండల కేంద్రం అలాగే షాబాద్, గ్రామాలలో పర్యటించి గ్రామంలో పాఠశాలలో బడి ఈడు గల పిల్లలను ఎన్‌రోల్ మెంట్ కార్యక్రమ ప్రచార జాతను వారు ప్రారంభించి ఈ సందర్భంగా టీఎస్ యుటిఎ జిల్లా అధ్యక్షులు డి. రమేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా బడి ఈడు గల పిల్లలు ప్రభుత్వ బడిలోనే తల్లిదండ్రులు చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన వసతులు ఉన్నాయని అలాగే నాణ్యమైన విద్య భోజనం అందిస్తున్నారని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అధిక ఫీజుల నుండి బయటపడాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ తరగతులు ఏర్పాటు చేయాలని తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని నాణ్యమైన విద్య భోజనంతోపాటు పిల్లలకు ఉదయం సాయంత్రం అల్పాహారం సాయంత్రం స్నాక్స్ ఇచ్చేలా ప్రభుత్వం ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎ ఎర్రవల్లి, ఇటిక్యాల అధ్యక్షులు విజయ్ కుమార్, రాంబాబు, జిల్లా కార్యదర్శులు బిసన్న, రాజశేఖర్, రాంబాబు, తిమ్మప్ప, రాములు, పెద్దయ్య నాయుడు, మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూచూరులో కన్నుల పండుగగా విగ్రహ ప్రతిష్టాపన

దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు

విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

నవాబుపేట, మే 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని కూచూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో బుధవారం, గురువారం దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి,శ్రీ సీతారాములు, శివపార్వతులు, కోట మైసమ్మ, కట్ట మైసమ్మ, పోచమ్మ, పోతురాజు,నాగదేవతలు, నాభిశిల (బొడ్రాయి) విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణలు, గ్రామస్తుల జయ జయ ధ్వానాల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కార్యక్రమ నిర్వాహకులు గ్రామంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించి హోమాలు,కార్యక్రమాలను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. వర్షం జోరుగా కురుస్తున్న లెక్కచేయకుండా వందలాదిమంది భక్తులు పూజా కార్యక్రమాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పూజలలో పాల్గొన్న భక్తులకు కార్యక్రమ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం దేవతామూర్తుల విగ్రహాలను వేద వాయిద్యాలు, భజన మండలి మధ్యలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గ్రామంలో దేవతామూర్తులను ఊరేగించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధుమిత్రులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. గ్రామంలోని ప్రతి ఇల్లు బంధుమిత్రులతో కలకలలాడింది. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

బ్రహ్మ కంప్యూటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న సఖి సెంటర్ ఇంచార్జి శోభారాణి

గద్వాల , మే 29,ప్రభాతవార్త: పసిపాప నుండి వృద్ధురాలి దాకా అర్ధరాత్రి ఆపద వచ్చిన అండదండ సఖి సెంటర్ ఉంటదని సఖి సెంటర్ ఇంచార్జి స్వాతి అన్నారు.బుధవారం గద్వాల పట్టణంలోని స్థానిక బ్రహ్మ కంప్యూటర్ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ సహకారంతో కంప్యూటర్ కోర్సు చదివే విద్యార్థులకు సఖి సెంటర్ పై వారి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ జిల్లా ఇన్చార్జి స్వాతి,కేస్ వర్కర్ శోభారాణి మాట్లాడుతూ సమాజంలో ఇంటా,బయటా వేధింపులకు గురవుతున్న పసిపాప నుండి పండు ముసలి ప్రాయం వరకు వేధింపులకు గురి అవుతున్న వారికి సఖి సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గృహ హింస,వరకట్నం, లైంగిక వేధింపులు,మహిళల అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. పై అంశాలపై ఇబ్బందులకు గురి అవుతున్న వారు టోల్ ఫ్రీ నెంబర్ 181 సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏ సమయంలోనైనా విద్యార్థులకు ఎవరి నుండైనా వేధింపులు వచ్చిన సమయంలో 181 నెంబర్ కు సమాచారం ఇచ్చినట్లయితే వారి పేరును గోప్యంగా ఉంచి వారికి పరిష్కార మార్గం చూపబడును.ముఖ్యంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయుటకై కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.సమాజంలో ప్రతి మనిషికి సెల్ ఫోన్ అవసరమే అయినా కానీ మంచి వాటికే సెల్ ఫోన్ ను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ పాల్గొని మహిళల అభ్యున్నతికై,అక్షరాస్యత,పలు అంశాలపై చక్కటి పాటలతో అవగాహన కల్పించారు. అనంతరం సఖి సెంటర్ యొక్క బ్రోచర్స్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మ కంప్యూటర్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల గుడి నిర్మాణాలకు కాంగ్రెస్ నేతల విరాళం

విరాళాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్, మే 29, ప్రభాతవార్త; మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించినటువంటి గ్రామదేవతలైన పోచమ్మ, కర్రెమ్మ, మైసమ్మ గ్రామదేవతల గుడిల నిర్మాణాల కోసం ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ 50 వేల రూపాయలు, పట్టణానికి చెందిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రహమతుల్లా ఒక్క లక్ష రూపాయలు మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు 55వేల రూపాయలు ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు 50వేల రూపాయల విరాళాలను గురువారం రోజు గుడుల నిర్మాణ నిర్వహణ అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్ కు అందజేశారు జూన్ 3 4 5 తేదీలలో పట్టణంలో గ్రామదేవతల గుడుల పున ప్రారంభంతో పాటుగా బొడ్రాతి పండుగ నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన ప్రముఖులు మరియు వ్యాపారవేత్తలే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారు సైతం విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని శ్రీధర్‌గౌడ్ పేర్కొన్నారు.వచ్చే నెలలో గుడుల నిర్మాణాల మరియు గ్రామదేవతల పున ప్రతిష్టతో పాటుగా పట్టణంలో అనేక కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు అందజేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, గంగాధర్ గౌడ్, నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్టిడి శ్రీనివాసులు, మనివర్ధన్ రెడ్డి, యాదగిరి శెట్టి, కోట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30న జరిగే ధర్నాకు భారీగా తరలి రావాలి

పామిరెడ్డి పల్లె గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అజయ్

అమరచింత,మే29, ప్రభాతవార్త: ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు భారీగా తరలిరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు,ఎస్ అజయ్ కోరారు.గురువారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఉపాధి హామీ పథకానికి నిధులు కుదించారని ఆయన అన్నారు. ఉపాధి హామీ పనిలో పని చేస్తున్న కూలీలకు పెండింగ్లో ఉన్న కూలి డబ్బులు ఇవ్వాలని అలాగే పని ప్రదేశాలలో వాటర్ మెడికల్ కిట్టు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని నిబంధన ఉన్న అధికారులు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకంలో కొలతల పద్ధతిని రద్దుచేసి రోజుకు 600 ఇవ్వాలని పాత జాబ్ కార్డులో కొత్త పేర్లు చేర్పించాలని అలాగే ఉపాధి హామీ సిబ్బందికి ఆరు నెలల వేతనాలు ఇవ్వడం లేదని వెంటనే ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల తోపాటు సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలు భారీగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ, గోవిందు, పెంటన్న, అలివేల, గోపి, రఘు, అనంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం తడవ కుండా మిల్లులకు చేరవేయాలి

వరి ధాన్యంను మిల్లులకు సరఫరా చెయిస్తున్న జి ఎం విమల

గద్వాల,మే29,ప్రభాతవార్త: వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సరఫరాల జిల్లా మేనేజర్ విమల తెలిపారు. గురువారం గద్వాల మండలము, లత్తిపురం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రుతుపవనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుందని, దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్టడం ఇబ్బంది అవుతుందన్నారు.అయినప్పటికీని రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లర్లకు చేర వేయడం జరుగుతుందని తెలియజేశారు.వరిధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే ట్యాబ్ ల ద్వారా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేసి సంబంధిత రైతులకు 48 గంటలలో వారి డబ్బులు వారి ఖాతాకు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న గోనె సంచులు, తార్పాలిన్లను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ఎర్రవల్లిలో ట్రేడర్స్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఇటిక్యాల, మే 29 ప్రభాతవార్త : రైతులకు వ్యవసాయ ఖరీఫ్ సీజన్లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ట్రేడర్స్‌లలో విత్తనాలకు సంబంధించి స్టాక్ పాయింట్ రిజిస్టర్లు. బిల్లులు సక్రమంగా ఉంచుకోవాలని రైతులు కొన్న వాటికి బిల్లులు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ మెంబర్ అలంపూర్ సిఐ రవిబాబు సూచించారు. గురువారం ఎర్రవల్లిలోని శాంతి సీడ్స్, అన్నదాత ట్రేడర్స్ దుకాణాలను వ్యవసాయ అధికారులు నాగేశ్వరరావు, రవికుమార్‌తో కలిసి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.

3 నుండి 17 వరకు ఎర్రవల్లి మండలంలో రెవెన్యూ సదస్సులు

ఇటిక్యాల, మే 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం అమలు కోసం గ్రామాలలో భూ సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు మేలు చేసేందుకు గ్రామాలలోని రైతుల ద్వారా దరఖాస్తులను స్వీకరించేందుకు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలంలోని 11 రెవిన్యూ గ్రామాలలో వచ్చేనెల జూన్ 3 నుండి 17వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నరేష్ తెలిపారు. 3న బట్లదిన్నె, 4న కొండేరు, 5న ధర్మవరం, 6న తిమ్మాపురం, 9న వల్లూరు, 10న రాజశ్రీ గార్లపాడు, 11న వేముల, 12న బి. వీరాపురం, 13న పుటాన్ దొడ్డి, 16న సాసనూలు, 17న కారపాకుల గ్రామాలలోని రైతు వేదికలలో అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు భూ సమస్యలు గల రైతులు రెవెన్యూ సదస్సులలో స్వయంగా దరఖాస్తులు చేసుకోవాలని తాహ సిల్దార్ నరేష్ మండల రైతులను కోరారు.

ఫర్టిలైజర్ శాపులను ఆకస్మికంగా

తనిఖీ చేసిన ఏడిఏ సంఘీత లక్ష్మి

ఫర్టిలైజర్ శాపును తనిఖీ చేస్తున్న ఏడిఏ సంఘీత లక్ష్మి

గద్వాల,మే 29, ప్రభాతవార్త: రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందజేయాలని బుధవారం ఏ డిఏ డీలర్లు ఆదేశించారు. ఫర్టిలైజర్స్‌ను అధికారులు తనిఖీలు చేశారు. బుధవారం కేటిదొడ్డి మండలం నందిన్నె మన గ్రోమోర్ సెంటర్‌ను గద్వాల డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి సంగీతలక్ష్మి తనిఖీ చేశారు. పత్తి విత్తనాలను, ఎరువులను రిజిస్టర్ తో సహా తనిఖీలు చేశారు. రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను, ఎరువులను అందజేయాలని ఫర్టిలైజర్స్ డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఓ సాజిద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

డా.శిల్పా ఆధ్వర్యంలో యోగపై శిక్షణ

గద్వాల,మే 29,ప్రభాతవార్త: సీనియర్ సిటీజన్‌లకు గురువారం గద్వాల్ జిల్లాకేంద్రంలో డా.శిల్పా ఆధ్వర్యంలో యోగ పై విశ్రాంతి ఉద్యోగుల భవనంలో శిక్షణ ఇచ్చారు. యోగ వల్ల కలిగే ప్రయోజనం గురించి వారు తెలియజేసారు. ఇంటర్ నేషనల్ యోగ దినోత్సవంను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేశారు.సీనియర్ సిటీజన్ ఫోరమ్ అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ యోగప్రాధాన్యతను మరింత విస్తృత పరిచేందుకు స్మృతివనంలో కూడా ఏర్పాటు చేయాలనీ కలెక్టర్‌ను కోరారు.కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగసంఘ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి,సభ్యులు హముమంతు,చక్రధర్, తదితరులు ఉన్నారు.

వినికిడి లోపం ఉన్న బాలురు, బాలికలు దరఖాస్తు చేసుకోండి

గద్వాల, మే 29,ప్రభాతవార్త: జిల్లాలోని వినికిడి లోపం ఉన్న బాలురు, బాలికల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే బదిరుల రెసిడెన్షియల్ పాఠశాల, హైదరాబాద్ నందు 2025 26 విద్యా సంవత్సరానికి గాను 01 తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి లోపం ఉండి వయస్సు 01 నుంచి 14 సంవత్సరాల గల పిల్లలకు ప్రవేశాము పొందవచ్చు అని దీనికి గాను సదరం సర్టిఎ కేట్, ఆధార్ కార్డ్ మరియు మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ప్రభుత్వ బదిరుల రెసిడెన్షియల్ పాఠశాల, నల్గొండ శ్రీ రోడ్, మలక్ పేట్, హైదరాబాద్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.అలాగే,మహబూబునగర్ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ శారీరక వికలాంగుల వసతి గృహంలో ఉంట

వరి ధాన్యాన్ని మిల్లులకు త్వరగా పంపండి

● జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు

వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

రాజాపూర్, మే 29 ప్రభాతవార్త: రైతులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు సూచించారు. గురువారం రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ మోహన్ రావు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారులు, సివిల్ సప్లై అధికారులు మండల తహసిల్దార్ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

జూన్ 1న మక్తల్‌లో సైకిల్ ర్యాలీ

మక్తల్, మే 29 ప్రభాతవార్త: త్వరలో జరిగే ప్రపంచ సైక్లింగ్ దినోత్సవంను పురస్కరించుకొని సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 1న మక్తల్ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు తాన్‌సింగ్, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. మక్తల్ పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ 1న ఉదయం 7 గం.లకు స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 18 ఏళ్ల లోపు బాల బాలికలకు, 19 ఏళ్లు పైబడిన మహిళలకు స్పీడ్ సైక్లింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మక్తల్ ప్రాంతంలోని సైక్లింగ్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని, పోటీలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు సెల్: 7702713139లో సంప్రదించాలన్నారు. సమావేశంలో పిఈటీలు అమ్రేష్, రమేష్ కుమార్, రాఘవేందర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

మా ప్లాట్లు మాకు ఇప్పించండి సారు..

తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

దేవరకద్ర, మే 29 ప్రభాతవార్త : కొకుంట్ల మండలానికి చెందిన గ్రామస్తుల 206 పాట్లు గతంలో భూదానం చేసిన వారికి నగదు ముట్టినది. మా ప్లాట్లను మాకు కేటాయించండి సారు అని కొకుంట్ల మండల తహసిల్దార్ సుందర్ రాజుకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో సర్వేనెంబర్ 435/ఎ నెంబర్‌లోగల గ్రామానికి చెందిన బీద, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన అర్జులకు 206 ప్లాట్ లను కేటాయించడం జరిగింది. అప్పుడు భూదానం చేసిన వారికి ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో నగదు అందింది. ఆ భూమికి సంబంధించిన వారు హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి ఒక ఆర్డర్ కాపీ తెచ్చుకొని ఆ భూమి మాది అని భూమి సాగు చేసుకుంటున్నారు. ఆభూమిని కొకుంట్ల గ్రామస్తులతో పూర్తి విచారణ జరిపించి, పాస్ పుస్తకాలు ఇవ్వాలని, బీసీలకు న్యాయం చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేబీఆర్ గౌడ్, నీలి ఆంజనేయులు, షేక్ అబ్దుల్ జాంగిర్,కురవ రవి, తదితరులు పాల్గొన్నారు.

చదువుల్లో అంతరాలు పోవాలి

ప్రచార జాతలో మాట్లాడుతున్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు

మానవపాడు, మే29 ప్రభాతవార్త: పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ప్రభుత్వం బడులు బలోపేతం కావాలని చదువుల్లో అంతరాలు పోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకై ప్రచార జాత మండలానికి చేరింది. మండల ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార జాత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం పాలకులు కృషి చేయాలని కోరారు. విద్య, వైద్యరంగానికి ప్రభుత్వం ప్రాధాన్యంఇవ్వాలన్నారు. విద్యతోనే సమాజంలో ఆర్థిక సామాజిక అంతరాలు తగ్గుతాయని తెలిపారు.ప్రభుత్వ బడుల బలో పేతం కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలన్నారు. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం జరుగుతుందని ప్రభుత్వబడుల్లో విద్యార్థుల నమోదుసంఖ్యను పెంచి కాపాడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్,జిల్లా కార్యదర్శులు బీసన్న,రాజశేఖర్ తిమ్మప్ప వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

పిఎం నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

పీఎం నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఉట్కూరు మే29 ప్రభాతవార్త: ఉట్కూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండులో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర క్యాబినెట్ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రైతులు నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణ గౌడ్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు హనుమంతు, మాజీ మండల అధ్యక్షులు రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ సీనియర్ నాయకులు ఆశపన్న, రఘువీర్, రణవీర్ రమేష్ నవీన్ గౌడ్, తాయప్ప తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

చిన్నచింతకుంట,మే 29 ప్రభాతవార్త: క్రీడా పోటీల్లో రాణించాలని తపనతో నిరంతరం సాధన చేసిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు. మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28న బుధవారం వనపర్తి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఏడుగురు పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. అండర్ 8 విభాగంలో అశ్విని (60 మీటర్లలో200 మీటర్ల)లో బంగారు, వెండి పతకాలు, సుచిత్ర (బ్రాడ్ జంపులో,బాల్ త్రో)లో బంగారు పతకం, అర్జున్(200మీటర్లలో,బాల్ త్రో) లో బంగారు పతకం, వి. సాయికిరణ్ (60 మీటర్లలో,బాల్ త్రో)లో వెండి పతకం, అండర్ 10 విభాగంలోనరేష్ (కిడ్స్ జావెలిన్ త్రో)లో బంగారు పతకం,అండర్ 12 విభాగంలో గణేష్ (లాంగ్‌జంప్)లో బంగారు పతకం, కురుమూర్తి (కిడ్స్ జావెలిన్ త్రోలోషాట్ పుట్)లో బంగారు పతకం, శ్రీధర్ గౌడ్ (600మీటర్ల పరుగుపందెం)లో బంగారు పతకాలు సాధించారు.మొదటి స్థానంలో గెలుపొందినక్రీడాకారులకు వచ్చేనెల 1వతేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో రాణించడంపై క్రీడా శిక్షకుడు నవీన్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

జనభేరి విజయంతో మరింత ఉత్సాహంతో పనిచేస్తాం

◆ జిల్లా అభివృద్ధిలో కంకణబద్ధులం అవుతాం

◆ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు

◆ బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాచాల

వనపర్తి క్రైమ్, మే29 ప్రభాతవార్త: సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం నిర్వహించిన జనభేరి బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన జనభేరి సభ సక్సెస్ వెనుక బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమిష్టి కృషి దాగి ఉందన్నారు. సభను విజయవంతం చేయాలని కేవలం ఒక్క పిలుపు ఇవ్వడంతో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారని, దీంతో మాపై బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంతో పనిచేస్తామన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీకి ఆడపడుచుల అండదండలు మెండుగా ఉన్నాయని అనడానికి నిన్న జరిగిన జనభేరి సభ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు గ్రామస్థాయి నుంచి ఒక పటిష్టమైన వ్యవస్థ, క్యాడర్, ఉంటుందని, అలాంటి పార్టీలకు దీటుగా జనభేరి సభ విజయవంతం కావడం వెనుక జిల్లా ప్రజలకు మాపై ఉన్న నమ్మకాన్ని గుర్తుగా సూచిస్తుందన్నారు. కొద్దిమందితో ప్రారంభమైన బీసీ పొలిటికల్ జేఏసీ నేడు ఒక వ్యవస్థగా మారిందన్నారు. మేము జనభేరి సభ ద్వారా ప్రజల ముందు పెట్టిన డిమాండ్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోపు పరిష్కరించాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వారిని గెలిపించుకుని సమస్యలు కూడా మేమే పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవరశివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్,మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శిఅస్కని రమేష్, మ్యాదరి రాజు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

సర్వీస్‌కి సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాలి : నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

ఆన్‌లైన్ నమోదు వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ

నారాయణపేట, మే 29 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలో పరిధిలో ఉన్న పోలీసు అధికారులు , సిబ్బంది అందరూ తమ తమ సర్వీస్‌కు సంబంధించిన సమాచారానంత ఆన్లైన్‌లోనే హెచ్ఆర్ఎంఎస్ (హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం తెలంగాణ) జరగాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డిపిఓ కార్యాలయానికి వెళ్లి ప్రత్యక్షంగా పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క సర్వీస్ సమాచారాన్ని ఎలా (హెచ్ఆర్ఎంఎస్) ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేస్తున్నారు. నమోదు చేసే సమయంలో ఏలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకుని జిల్లాలోనీ పోలీసుల సర్వీస్ సమాచారాన్ని అంత లీవ్స్, ట్రాన్స్ఫర్స్, పనిష్మెంట్స్, రివార్డ్స్ , ఇంక్రిమెంట్స్, సాలరీస్, అటాచ్‌మెంట్స్, ప్రమోషన్స్ తదితర వివరాలను ప్రతి ఒక్కరు హెచ్ఆర్ఎంఎస్ ఆన్లైన్ లోనే జరగాలని తెలిపారు. పోలీసు అధికారుల సిబ్బంది సెలవులకు సంబంధించి ప్రతిదీ ఆన్‌లైన్‌లోనే పంపించాలని, పేపర్ ద్వారా వస్తే సెలవులు ఇవ్వడం జరగదని తేల్చి చెప్పారు. అనంతరం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీసు, అధికారులకు సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పిపిటి ద్వారా ఉద్యోగి సర్వీస్ సమాచారాన్ని సిబంది వివరించారు. జిల్లా పోలీసుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఏ విధంగా నమోదు చేయాలి చేసే సమయంలో ఇబ్బందులు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పోలీసులు ప్రతి ఒక్కరూ తమకు సర్వీస్‌కి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని జిల్లాలో కూడా ప్రతి ఒక్కరు హెచ్ఆర్ఎంఎస్‌ని సద్వినియోగం చేసుకొని వేగవంతంగా తమ వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి.రియాజ్ హుల్‌హక్, సిఐలు, ఎస్సైలు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు

ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు చేస్తున్న అధికారులు

మాగనూరు, మే 29 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని మాగనూరు ఎస్సై అశోక్ బాబు అన్నారు. మాగనూరు మండల కేంద్రంలో ఎస్సై అశోక్‌బాబు వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్‌లు సంయుక్తంగా విత్తనాలు, ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో అకస్మిక తనిఖీలు చేపట్టారు.దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసిరకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించ వద్దని అన్నారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాల విక్రయం జరుగ కుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుం దని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో నైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

◆ ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

మాట్లాడుతున్న ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నారాయణపేట టౌన్, మే 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలుపై జూన్ 1 నుండి 15 వరకు జరగబోయే ధర్నాలు ఉపాధి వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా భగత్ సింగ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనతో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి రూ 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇచ్చి ఆదుకుంటానని ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. అలాగే ధనిక రాష్ట్రంగా నెంబర్ 1 రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వ్యవసాయ కూలీలకు చేసింది శూన్యమే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడంతోనే సరిపోయిందన్నారు. కూలీల పట్ల ఏమాత్రం ఆలోచన చేయలేదన్నారు. తెలంగాణలో 60లక్షలు దేశ వ్యాప్తంగా 14 కోట్లకు పైగా వ్యవసాయ కూలీలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలదన్నారు. అందరికీ ఉపాధి నేటి ధరలకు అనుగుణంగా వేతనాన్ని కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వాలే తీసుకోవాలి. వ్యవసాయ కూలీలను వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటిలో ఉపాధి కల్పనలు ప్రతిపత్తి కన్నా చర్యలు తీసుకోవాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్స్‌తో జూన్ 01 నుండి 15 వరకు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా పీకేటింగ్ లకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతంచేయాలని పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, ఆజి మాలన్‌తోపాటు తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

దశాబ్దాలుగా బీసీలపై చిన్న చూపు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్ర గౌడ్

బిజినపల్లి, మే 29 ప్రభాతవార్త: దశాబ్దాల నుంచి అన్ని పార్టీలు బీసీలను అన్ని రంగాల్లో చిన్న చూపు చూస్తూ మోసం చేశాయని బహుజన సంఘం మండల నాయకులు అంతటి రాజేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వే షన్లను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలకు బీసీలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చ రించారు. రిలే నిరాహార దీక్షలో బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు రిటైర్డ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్ , ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెం ట్ ప్రొఫెసర్ డా. పెబ్బెటి మల్లిఖార్జున్, పచ్చిపాల సుబ్బయ్య హాజరవుతున్నట్లు వివరించారు. మండలంలోని బీసీ సంఘం నాయకులు, బీసీ పెద్దలు, బీసీ ఉద్యోగులు, బీసీ యువకులు, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ రాజకీయ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిసి సంఘం మండల గౌరవ అధ్యక్షులు దాసర్ల వెంకటస్వామి, మండల అధ్యక్షులు వేముల సత్యశేసాగర్, శంకర్ గౌడ్, ఇగురాంబాధ శ్రీను, శ్రీనివాస్, గూడ కాశన్న, జజాల ఆంజనేయులు, శ్రీనివాసులు, గంగనమోని శివ, బాలపీర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాల ఉత్పత్తి కోసం వర్కింగ్ క్యాపిటల్ రుణాలు

గద్వాల,మే 29,ప్రభాతవార్త: చేనేత వస్త్రాల ఉత్పత్తి కోసం వర్కింగ్ క్యాపిటల్ లోన్స్ కింద తేది 01004 02017 నుండి 3100302024 వరకు తీసుకున్న లక్ష రూపాయల చేనేత వ్యక్తిగత రుణమాఫీ వివరాలను బ్యాంకర్లు అందజేయాలని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రప్రభుత్వం చేనేత కార్మికులు చేనేత వస్త్ర ఉత్పత్తి ప్రయోజనం కోసం తీసుకున్న వ్యక్తిగత రుణాలు లక్ష రూపాయలవరకు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కావున చేనేత కార్మికులు బ్రోకెన్ పీరియడ్ వడ్డీతో సహా మొత్తం వడ్డీని అన్ని బ్యాంకులు లక్ష రూపాయల వరకు మాఫీ చేయాలని అన్నారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదం పొందిన తర్వాత అసిస్టెంట్ డైరెక్టర్ చేనేత మరియు జౌళి) క్లెముల‌ను రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదం కోసం పంపబడునని తెలిపారు. రుణమాఫీ పథకానికి సంబంధించి అర్హులైన అందరు చేనేత కార్మికులకు రుణ వివరాలను బ్యాంకర్లు ప్రొఫార్మా 1తి మరియు 1తీ లో పొందుపరిచి సంబంధిత బ్యాంకు వారి సంతకంతో జూన్ 5వ తేదీలోగా క్రింది చిరునామాకు పంపించాలని కోరారు : చేనేత మరియు జౌళిశాఖ కార్యాలయం, ఐవీది కాంప్లెక్స్, 1వ అంతస్తు, రూమ్ నెం: నీ28, జోగులాంబ గద్వాల జిల్లా మెయిల్: ఫోన్ నంబర్లు: 9573730056, 9666922281 సమర్పించిన రుణ వివరాలను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి, ఆమోదించిన తర్వాత రాష్ట్ర స్థాయి కమిటీకి పంపబడతాయని తెలిపారు. వ్యక్తిగత రుణాలు లేని బ్యాంకులు నిల్ రిపోర్ట్ సమర్పించాలని సూచించారు. సంబంధిత వివరాలు సమర్పించని బ్యాంకులు భవిష్యత్తులో బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.కావున చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి సంబంధించిన వివరాలను త్వరగా పంపించగలరని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య కోరారు.

వెలుగొండను బిజినేపల్లి మండలంలో ఉంచాలి

బిజినేపల్లి, మే 29 ప్రభాతవార్త: వెలుగొండ గ్రామాన్ని బిజినేపల్లి మండలంలో ఉంచాలని గ్రామస్తులు గురువారం తీర్మానం చేశారు. మంగనూరు గ్రామాన్ని నూతన మండలాన్ని ఏర్పాటు చేయడానికి అధికారులు సమాయత్తం అవుతున్న సందర్భంలో తమ గ్రామం పేరు చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పూర్వ మండలమైన బిజినేపల్లిలోనే తమ గ్రామాన్ని కొనసాగించాలని ముక్తకంఠంతో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తమ గ్రామ సమస్యను పరిష్కరించకపోతే రిలే నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కటిక నగేష్, ఈర్ల చంద్రమౌళి, ఈర్ల భూపేష్, గోపాల్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు

బిజినేపల్లి, మే29 ప్రభాతవార్త: పాలెం గ్రామ సమీపంలోని ఈద్గా వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొక యువకుడు గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కోటాలగడ్డ గ్రామానికి చెందిన వినోద్ బిజినేపల్లిలో పాలుపోసి సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా, కుమ్మెరమెగా కంపెనీలో క్రషర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న భరత్ కుమార్ బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. అదే సమయంలో మహబూబ్‌నగర్ నుండి పాలెం వైపు వస్తున్నకారు భరత్ కుమార్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కోటాలగడ్డ వినోద్ గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నట్లు వివరించారు. మృతుని భావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై కె. శ్రీనివాస్ తెలిపారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

రాజాపూర్, మే 29 ప్రభాతవార్త: రాజాపూర్ మండల నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన రాధాకృష్ణను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. తాసిల్దారును సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య, కల్లేపల్లి మాజీ సర్పంచ్ చిన్న శ్రీశైలంయాదవ్,రంగారెడ్డిగూడ సాయికుమార్, సత్యం ఉన్నారు.

టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

నారాయణపేట, మే29 ప్రభాతవార్త: ఈ నెల 31న జరిగే టిజెఎఫ్ రజతోత్సవ ఆవిర

అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలి

■ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట మే 29 ప్రభాతవార్త: గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇన్చార్జి వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం మహబూబ్‌నగర్ పర్యటన లో భాగంగా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనకు కావాల్సిన పూర్తి సమాచారాన్ని అధికారులు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ప్రణాళిక, వరి ధాన్యం కొనుగోలు, భూభారతి రైతు సదస్సులు, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, డిఆర్డిఓ మొగులప్ప, డిఏఓ జూన్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యాసంగిలో ఇప్పటి వరకు 2,30,796 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి క్రైమ్, మే 29 ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలో వరి కొనుగోలు పై జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేసిన ప్రత్యేక బులెటిన్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ యాసంగిలో ఇప్పటి వరకు 2,30,796 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గురువారం ఒక్క రోజే 3000 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి ఆయా మిల్లులు, గోదాములకు తరలించడం జరిగింది. వడ్లు తరలించడానికి ఈ రోజు 180 లారీల్లో ధాన్యం తరలించడం జరిగింది. అదేవిధంగా 135 లారీల వడ్లు మిల్లులో దించుకోవడం జరిగింది. ఇప్పటి వరకు రూ. 445 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

◆ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు

వనపర్తి క్రైమ్, మే29 ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం గోపాలపేట, ఎదుట్ల గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ధాన్యం ఎగుమతి, మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా కాంట్రాక్టర్‌ను పిలిపించి, లారీల సంఖ్యను పెంచాలని, తద్వారా ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం గోపాలపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌ను సందర్శించి, ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అక్కడి నుండి గోపాలపేట గోదాముకు వెళ్లి, ధాన్యంనిల్వ, అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. తదనంతరం శ్రీరంగపూర్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా శ్రీరంగపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై తహసీల్దార్‌తో చర్చించారు. ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీఎస్ఓ విశ్వనాథ్, డీఎం జగన్మోహన్, శ్రీరంగపూర్ తహసీల్దార్ రాజు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

రైతు పక్షపాతి ప్రధాని మోడీ

నారాయణపేట టౌన్, మే 29 ప్రభాతవార్త: మరోసారి 14 పంటలకు మద్దతు ధర పెంచి ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతిగా నిలిచారని నారాయణపేట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సాయిబన్నఒక ప్రకటనలో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం14 పంటలకు మద్దతు ధర పెంచిందన్నారు. వరి సాధారణ గ్రేడ్ ఏకు కింటాలుకి రూ.69లు, జొన్నకు రూ. 328, సజ్జలకు రూ.150 రాగులకురూ.595లు, మొక్క జొన్నకురూ. 175లు,పెసరకు రూ.86లు, మినుములకు 4వందల రూపాయలు,వేరు శెనగలకు రూ.480లు, పొద్దు తిరుగుడు పువ్వుకు రూ.441లు, సోయాబీన్‌కు రూ.486లు, కుసుమాలు రూ.579లు,గడ్డి నువ్వులకు రూ.820, పత్తికి రూ.589 క్వింటాలుకు మద్దతు ధర పెంచడం హర్షణీయం అని అన్నారు. మద్దతు ధర పెంచడమే కాకుండా సబ్సిడీపై ఎరువులు మందులు ఇస్తు ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతిగా నిలిచారని కొనియాడారు.

హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవితకాల జైలు శిక్ష

- రూ.14వేల జరిమాన విధింపు
- నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ

వనపర్తి క్రైమ్, మే 29 ప్రభాతవార్త: గోపాలపేట్ మండలం తాడిపర్తి గ్రామం చెందిన అకునమోని మల్ల మ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామి అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి రోకలి బండతో కొట్టి హత్య చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తులకు ఆకునమోని మల్లమ్మ, చింతల వెంకటయ్యలకు జీవిత ఖైదుతో పాటు రూ.14 వేల జరిమానా విధించినట్లు వనపర్తి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత గురువారం నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గోపాలపేట్ మండలం తాడిపర్తి గ్రామం అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామి అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంకటయ్య, మల్లమ్మ కలిసి హత్య చేశారు.మల్లమ్మ కొడుకు అయిన నరేందర్ తల్లి మల్లమ్మ వెంకటయ్య మీద 2021 సంవత్సరంలో మర్డర్ కేసు నమోదు చేయడం జరిగింది. మల్లమ్మ తన భర్తను అక్రమ సంబం ధం పెట్టుకున్న వెంకటయ్యతో కలిసి రోకలిబండతో తలమీద, శరీర భాగాల మీద కొట్టి చంపారని ఆమె కొడుకు అయిన సాయికుమార్ తలపైన రోకలిబండతో కొట్టగా రక్త గాయాలు అయ్యాయి. కొడుకు నరేందర్ ఫిర్యాదు మేరకు అప్పటి గోపాల్ పేట్ ఎస్సై,రామన్ గౌడ్ కేసు నమోదు చేయగా అప్పటి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్ ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్‌కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ,కృష్ణయ్య, ఎస్సై, నరేష్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి, హెడ్ కానిస్టేబుల్ కె.సత్యం, కోర్టు కానిస్టేబుల్, రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో కోర్టులోసాక్షులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసి క్యూటర్, గోపాల్‌రెడ్డి వాదించారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరనిరూపణ అయినందున గురువారంజిల్లా ప్రధాన న్యాయ మూర్తి, ఎంఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ కేసులోనేరస్తులకు శిక్షపడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

అమరచింత, మే 29,ప్రభాతవార్త: ఫర్టిలైజర్స్ దుకాణాలలో యజమానులు రైతులకునకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై, సురేష్ హెచ్చరించారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం పంటలు వేసుకునే రైతులు ఎరువుల దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేస్తే షాప్ యజమానులతో తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని ఆయన రైతులను కోరారు. గ్రామాలలో రైతులనుమోసం చేయడానికి వివిధ కంపెనీలకు చెందిన విత్తనాల విక్రయించడానికి గ్రామాలలో కి వస్తే వ్యవసాయ అధికారులతో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. రైతులు రసీదులు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయరాదని ఆయన రైతులను కోరారు. అలాగే ఫర్టిలైజర్ షాపులలో రిజిస్టర్ స్టాకు, బిల్లు బుక్కులను పరిశీలించారు. అలాగే అమరచింతమండలంలోని నాగుల్‌కడుమూరు గ్రామంలో ఆత్మకూరు సిఐ ఆధ్వర్యంలో వ్యవసాయ పొలంలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

రాజాపూర్,మే 29 ప్రభాతవార్త : ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీ కళాశాలను జడ్చర్ల, మహబూబ్ నగర్ సమీపంలో ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు జనుంపల్లి అనిరుధ్ రెడ్డి కృషి చేసినందుకు గాను గురువారం జడ్చర్ల పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో రాజాపూర్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనుప శేఖర్‌కు ఘన నివాళి

భూత్పూర్,మే 29,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ పదోవార్డుకు చెందిన అనుప చంద్రశేఖర్(శేఖర్) మూడ్రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు.విషయం తెల్సుకున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ శేఖర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నూతన ఎమ్మెర్వో కిషన్ నాయక్‌కు ఘన సన్మానం

భూత్పూర్,మే 29,ప్రభాతవార్త : భూత్పూర్ నూతన తహసిల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కిషన్ నాయక్‌ను భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గురువారం తహసిల్ కార్యాలయంలో ఎమ్మార్వోకు శాలువలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మాసగౌడ్,వడ్డె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

రోడ్డు విస్తరణ పనులపై అధికారులతో సమావేశమైన కలెక్టర్

వనపర్తి క్రైమ్, మే 29 ప్రభాతవార్త : వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు, పాన్‌గల్ వెళ్ళే రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్‌లో రోడ్డు విస్తరణకు సంబందించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో రోడ్డు విస్తరణ పనులుచాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయ కుండా పనులు ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికా రులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టిడిఎస్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్‌లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టిడిఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టిడిఆర్ అనేది భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్ది విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌ను సూచించారు. రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇంఛార్జి యాదయ్య, రోడ్లు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలకు ఇసుకను అందించేందుకు మరికొన్ని ఇసుక రీచులను గుర్తించాలి : జిల్లా కలెక్టర్

వనపర్తి క్రైమ్, మే 29 ప్రభాతవార్త : మన ఇసుక వాహనం ద్వారా గృహ నిర్మాణాలకు ఇసుక అందించేందుకు మరికొన్ని ఇసుక రీచులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ ద్వారా జిల్లాలో కొత్తగా ఎక్కడెక్కడ ఇసుక రీచ్‌లు గుర్తించారు, వాటి భౌగోళిక పరిస్థితులు ఏంటి అనేది చర్చించారు. తుంపల్లి గ్రామం, వీర రాఘవపూర్ ఇసుక రీచ్ లో 3990 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని, ఇరిగేషన్, భూగర్భ జలాలు, మైన్స్ అండ్ జియాలజి ద్వారా పరిశీలన చేసిన రిపోర్టును కలెక్టర్ ముందు ఉంచారు. వీర రాఘవపూర్ రీచ్ నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక తీసుకునేందుకు కమిటీ తీర్మానం చేసింది.మదనపూర్ మండలములోని కొత్తపల్లి, దుప్పల్లి రీచులను పరిశీలించడం జరిగిందని అక్కడ నిబంధనలకు అనుగుణంగా ఇసుక లభ్యత లేదని మైన్స్ అధికారి తెలుపగా ఆన్‌లైన్ మ్యాప్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ కమిటీ సభ్యులు మరోమారు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. పెద్దమందడి మండలం చిలకటోనీ పల్లి, కర్వేన గ్రామాల్లోనీ రీచులను సైతం పరిశీలించడం జరిగిందని, అక్కడ నిబంధన ప్రకారం ఉండాల్సిన ఇసుక లభ్యత లేదని అందువల్ల రీచ్‌గా పరిగణించి ఇసుక తీసుకోలేమని కమిటీ నిర్ధారించింది. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఎడి.మైన్స్ గోవిందరాజులు, భూగర్భ జలాల ఎ.డి. దివ్యజ్యోతి, డిఎల్పీఒ రఘునాథ్, ఇరిగేషన్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం!

◆ మాజీ ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి

నారాయణపేట టౌన్, మే29 ప్రభాతవార్త : ప్రభుత్వ బడులు నిలబడాలని చదువులో అంతరాలు పోవాలని రాష్ట్ర పౌర స్పందన వేదిక టిపి ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సి రెడ్డి తెలిపారు. గురువారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం చేపట్టిన జీపు జాత బుధవారం రాత్రికి నారాయణపేటకు చేరింది. టీఎస్ యుటిఎఫ్ నాయకులు, సిఐటియు నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు స్వాగతం పలికారు. స్థానిక పాత బస్టాండ్ దగ్గర, చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా దగ్గర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్‌తో పాటు తెలంగాణ పౌర స్పందన వేదిక కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని విశాలమైన తరగతి గదులు, పాఠశాలలు ఉన్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, వర్క్ బుక్కులు, ఏక రూప దుస్తులు ఉచితంగా అందించ బడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగిజావా అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను ఆదరించి పిల్లలను చేర్పించి ఫీజుల భారంలేని ఉచిత విద్య పొందాలని కోరారు. ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యా బోధన, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని,అత్యున్నత విద్యార్హతులు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లి దండ్రుల ఆశలను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసు కుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠ శాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడి స్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టమని మన ఊరు మనబడి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలద్వారా మౌలిక వసతులకల్పన మెరుగైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపే మంగా, కమిటీ సభ్యులు నాగమణి, కావ్య,ధనమూర్తి,టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు కేభీమయ్య,శశిరేఖ,వెంకట్‌నాయక్, గోవిందు, మోహన్, మాణిక్యప్ప సిఐటియు నాయకులు వెంకటరామారెడ్డి అంజిలయ్య గౌడ్, కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరహరి, రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్, ధర్మరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీరంగాపూర్, మే 29 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన రైతులకు రుణమాఫీ చేయలేదు, రైతు భరోసా వేయలేదు, మోసపూరిత హామీలు ఇచ్చి రైతులను నట్టేట ముంచింది. నేడు వరి ధాన్యం తడిసిన కారణంగా మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మీడియా జిల్లా కన్వీనర్ పెద్దిరాజు, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, భాజపా సీనియర్ నాయకులు రాముడు, జగదీశ్వరయ్య, మండల జనరల్ సెక్రెటరీ శివ, మండల ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి, భాస్కర్,ఓబీసీ మండల ప్రెసిడెంట్ మధు నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విరాట్, బూత్ అధ్యక్షుడు చరణ్, నారాయణ,అఖిల్ పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, మిల్లర్ల దగ్గర ఎలాంటి తాలు కటింగ్ లేకుండా నేరుగా దించుకోవాలని , గ్రామాలలో ఉన్న ధాన్యాన్ని అంతా కూడా వెంటనేకాంటచేసి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో రైతుల దగ్గరికి వెళ్లి తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా లోకనాథ్‌రెడ్డి వివరించగా వెంటనే వారు స్పందించి జాయింట్ కలెక్టర్‌ను మండల కేంద్రానికి పంపించడం జరిగింది. జాయింట్ కలెక్టరు శ్రీరంగాపూర్ మండల తహసిల్దార్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యా న్ని ఎలా ఉన్నా డైరెక్ట్‌గా కొనుగోలు చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే మండల కేంద్రంలో తహసిల్దార్ కు అన్నిరకాల వడ్లను కొనుగోలు చేయాలనివినతి పత్రం సమర్పించడం జరిగింది. నూతనంగా వచ్చిన శ్రీరంగాపూర్ మండల తహసిల్దార్ రాజుసాగర్‌ను బిజెపి మండల అధ్యక్షులు కమిటీతో కలిసి శాలువతో సన్మానించడం జరిగింది.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

నారాయణపేట టౌన్, మే 29 ప్రభాతవార్త: చదువుకునే వ్యక్తికి బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని ఎస్ఎస్‌కే సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.ఎస్ఎస్‌కే సమాజ్ ఉద్యోగ సంఘం దూల్ పేట ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఎంబిబిఎస్, ఐఐటిలో ప్రతిభ చాటిన విద్యార్థులు పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైననాగురావు నామాజీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువులో రాణించాలని అన్నారు. మంచి చదువుతూనే బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని అన్నారు. అంతే కాకుండా క్షత్రియ సమాజ్ యువకులు ఆన్ని రంగాల్లో రాణించాలని కోరారు. చదువులో ఇలాగే ప్రతిభ చూపి తల్లిదండ్రులకు సమాజానికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ దూల్ పేట అధ్యక్షుడు కలాఫూర్ నాగురావు, నగరి నారాయణ రావు, శ్రావణ్ లక్ష్మణ్‌రావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందునామాజీ,కంబలాపూర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగూరావు నామాజీ

కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

కెటిదొడ్డి, మే 29, ప్రభాతవార్త: కేటి దొడ్డి మండలం పరిధిలోని గురువారం కొండాపురం గ్రామం ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహించ బడుతున్న ప్రక్రియలను సమగ్రంగా పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ ధాన్యం నాణ్యత,కొనుగోలు ధరలు, త్రాసు పనితీరు,గోడౌన్ సదుపాయాలు,రైతులకు జారీ చేసే కొనుగోలు రసీదులు, ైతుల నుంచి ధాన్యం తీసుకునే విధానం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారద ర్శకంగా,వ్యవస్థ బద్ధంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పద్ధతిలో కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలన్నారు. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకుని లోపాలను సరిచేయాలని సూచించారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీస్

వనపర్తి రూరల్, మే 29 ప్రభాతవార్త: వనపర్తి డిపో నుంచి అరుణాచల గిరి ప్రదక్షిణ, దర్శనం కొరకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వచ్చే నెల జూన్ 9వ తేదీ సాయంత్రం 8 గం.లకు బయలుదేరి 10వ తేదీ కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనము అనంతరము రాత్రి వరకు అరుణాచలం చేరుకొని మరుసటి రోజు 11న గిరి ప్రదక్షణ, దర్శనానంతరము తిరిగి బయలుదేరి 12వ తేదీ ఉదయం 3 గం.ల వరకు వనపర్తి చేరుకొంటుంది.ఈ అవకాశాన్ని ప్రయాణీకులు,భక్తులు సద్వినియోగపరచుకోగలరని డిపో మేనేజర్ కోరారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్

పెబ్బేరు, మే 29 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ వ్యవసాయ మార్కెట్లో తడిసిన వరి ధాన్యాన్ని గురువారం రోజు స్థానికులు, రైతులతో కలిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతుల గోస పట్టదా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరు నెలలు కష్టపడి పంట పండిస్తే ఈరోజు తడిసి ముద్దయిందని ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తడిసిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులని ఆదుకోవాలని వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్‌రెడ్డి, చే